పదేండ్ల అభివృద్ధిపై క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట పదేండ్ల అభివృద్ధిపై క్యాలెండర్ ఆవిష్కరణ

బొడ్రాయిబజార్, జనవరి 2 : జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, బీఆర్ఎస్ పట్టణ జాయింట్ సెక్రటరీ కల్లెపల్లి మహేశ్వ రీదశరథ పదేండ్లలో జరిగిన సూర్యాపేట అభివృద్ధిపై రూపొందించిన క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాల యంలో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరు మాళ్ల అన్నపూర్ణ, రాష్ట్ర జై గౌడ అధ్యక్షుడు నరేశ్ గౌడ్, కొణతం సత్యనారాయణరెడ్డి, ఆయూబ్‌ఖాన్, బావూసింగ్, అనిల్‌రెడ్డి, శంకర్, సంతోశ్‌శర్మ, శివ, కరుణశ్రీ పాల్గొ న్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చివ్వెంల : మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో మండలాధ్యక్షుడు దురుసోజు శ్రీని వాసాచారి, కాంప్లెక్ హెచ్ఎం బి.రమణ, నాయకులు శంకర్, వరలక్ష్మి, కవిత, మెరిల, రజిత, అనూరాధ, ఉప్పలమ్మ, వెంకటనర్సమ్మ, విజయలక్ష్మి, అన్నమ్మ పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి కేబీ సేవలు అభినందనీయం

- జాతీయ కబడ్డీ మాజీ క్రీడాకారుడు మహిబూబ్‌జానీ

ఖాజాబాయ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న క్రీడాకారులు

కోదాడ రూరల్, జనవరి 2 : గ్రామీ ణ క్రీడలైన కబడ్డీ, కర్రసాములాంటి క్రీడల అభివృద్ధికి ఖాజాబాయ్ (కేబీ) చేసిన సేవలు అభి నందనీయమని జాతీయ కబడ్డీ మాజీ క్రీడాకారుడు ఎండీ మహిబూబ్ జానీ అన్నారు. కేబీ 34వ వర్ధంతి సందర్భంగా మంగళవారం క్రీడాకారులు, బంధువులు, స్నేహితులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మినీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌కే ఖాజా, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వెంక టేశ్వర్లు, కేబీ కబడ్డీ మెమోరియల్ కన్వీనర్ ఎస్‌కె బాగ్దాద్, కంపాటి శ్రీను, పంది తిరు పయ్య, కౌన్సిలర్ ఎస్‌కే షఫీ, కంచు కొండల్, మాతంగి బసవయ్య, ఎస్‌కే బషీర్, బాజాన్, ఫిరోజ్, క్రాంతి, ముస్తాఫా, సాదిక్, నబీ పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

- డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్

పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న విద్యాధికారి సలీం షరీఫ్

కోదాడ రూరల్, జనవరి 2 : సాంప్రదాయ రీతిలో విద్యా బోధన కాకుండా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఐక్యూ పెంచేలా గుణాత్మక విద్యను అందిం చాలని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం మండలంలోని కూచిపూడి తండా ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించి మెనూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టపల్లి నృసింహుడి నిత్య కల్యాణం

కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, జనవరి 2 : మండ లంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో స్వామివారికి నిత్య కల్యాణాన్ని అర్చకులు మంగ శవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అను వంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టప ల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరి కొండ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

అడ్డగూడూరు : కోటమర్తిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య

మోత్కూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని సదర్శాపురం, మోత్కూరు మున్సిపా లిటీ పరిధిలో ప్రజా పాలనలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్నా భోజనంను పరిశీలించారు. కార్యక్రమంలో నియోజక వర్గ ప్రత్యేకాధికారి మాన్యానాయక్, తాసీ ల్దార్ రామ్‌ప్రసాద్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, హెచ్ఎం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : అర్హులందరు అభయ హస్తం పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలె క్టర్ వీరారెడ్డి అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంతో పాటు, కోటమర్తి గ్రామాల్లో ప్రజా పాల నలో భాగంగా గ్రామస్తుల నుంచి దరఖాసుల స్వీకర ణను పరిశీలించారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వలేకపోయిన వారు గ్రామ పంచా యతీ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్ ద్వారా అంద జేయాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఓ మాన్యానాయక్, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీ టీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, ఎంపీడీఓ చంద్ర మౌళి, తాసీల్దార్ శేషగిరిరావు పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : జిల్లా కేంద్రంలోని 7, 8, 23, 24, 39, 40వ వార్డుల్లో ప్రజా పాలన గ్రామ సభ లను ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిం చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మెప్మా పీడీ రమేశ్‌నాయక్, కౌన్సిలర్లు కుంభం రేణుకారాజేందర్, నెల్లుట్ల సోమలక్ష్మి, వల్దాస్ సౌమ్యజాని పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలంలోని వెలిశాల గ్రామంలో తాసీల్దార్ రమణారెడ్డి దరకాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని గొట్టిపర్తి, సంఘెం, అన్నారం గ్రామాల్లో అధికారులతో కలిసి స్థానిక ప్రజా ప్రతినిధులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్ర మంలో సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, సర్పంచ్ చందా వెంకన్న ఉప సర్పంచ్ జటంగి అనితాలింగయ్య పాల్గొన్నారు.

నాగారం : ప్రజా సమస్యల పరిష్కారా నికే ప్రజా పాలన నిర్వ హిస్తున్నట్లు ఎంపీపీ కూరం మణీవెంకన్న అన్నారు. మండలం లోని మామిడిపల్లిలో లబ్ధిదారుల నుంచి దర ఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్ర మంలో పంచాయతీ రాజ్ డీఈ కొండయ్య, తాసీల్దార్ బ్రహ్మయ్య, సర్పంచ్ బిల్లా పుష్పమాలాస త్తిరెడ్డి, ఎంపీఓ దారా శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి ప్రజా పాలన గ్రామ సభలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీ టీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మంగళవారం అర్వపల్లిలో 604, కోమటిపల్లిలో 146 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్, తాసీ ల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఏఓ శశిధర్‌రెడ్డి, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, కార్యదర్శి నాగయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్

అర్వపల్లి ప్రజా పాలన గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

పాఠశాలకు ఫ్యాన్ బహూకరిస్తున్న లక్ష్మయ్య

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలి

- హెచ్ఎం సత్యనారాయణరెడ్డి

మోతె, జనవరి 2 : ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నరసింహాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్ వాడీ పాఠశాలకు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొండ లక్ష్మయ్య కుమారుడు అజయ్, నిలీమా రూ.50 వేల విలువైన వస్తువులను బహూకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొండా లక్ష్మయ్య, రవీందర్, వీరయ్య, అంగన్‌వాడీ టీచర్ లలితా, సోమేశ్వర్‌రావు, మీనారావు, నాగేశ్వర్‌రావు, కరుణాకర్ పాల్గొన్నారు.

బూరుగడ్డలో పూజలు

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 2 : మండలంలోని బూరుగడ్డలో గల ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం ధను ర్మాసం పురస్కరించుకుని గోదా అమ్మవారికి సుప్రభాత సేవ, ఆరాధన, అభి షేకం, అష్టోత్తర, శతనామావళి, గోత్రనామాలు, సేవాకాలం, మంగళా శాస నంను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీశ్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ఆలయ చైర్మన్ సైదులు, ధర్మ కర్తలు కుసేల్, కిట్టయ్య, ఆలయ సిబ్బంది గోవిందారెడ్డి, కిరణ్‌గౌడ్, రమేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

బూరుగడ్డలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మట్టపల్లి క్షేత్రంలోని దుకాణాలకు బహిరంగ వేలం

మఠంపల్లి, జనవరి 2 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనర సింహస్వామి క్షేత్రంలో తలనీలాల సేకరణ, కొబ్బరికాయలు, పూలు అమ్మకం హక్కుకు మంగళవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.మహేందర్‌కుమార్, మిర్యాలగూడ డివి జనల్ ఇన్‌స్పెక్టర్ ఈ.రమేశ్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేలంపాటలో కొబ్బరికాయలు అమ్ముకొను హక్కును రూ.11,40,000కు మఠంపల్లి మండలానికి చెందిన దాసరి నాగలక్ష్మి దక్కించుకు న్నట్లు తెలిపారు. కాగా తలనీలాల సేకరణకు సరైన పాట రానందున అలాగే పూల అమ్మకానికి డిపాజిట్ ఎవరూ చెల్లిం చనందున మరోసారి పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు కంబాల రామయ్య, ఏసురెడ్డి కామేశ్వరమ్మ, గోలి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

వేలం పాట నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ధర్మకర్తలు

అన్నదానం

కోదాడటౌన్, జనవరి 2 : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభ యాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం దాతల సహాయంతో భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్ర మంలో దాతలు సీతారాములు, కందిబండ నాగేశ్వర్‌రావు, వెంకటే శ్వర్లు, వీరయ్య, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, పాల్గొన్నారు.